క్లుప్తంగా

జగన్ పాలనలోనే అన్నివర్గాలకు మేలు

మైలవరం: జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తెలిపారు. మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులతో ఆదివారం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, ఇతర వృత్తిదారులకు సీఎం జగన్ ఎంతో మేలు చేశారన్నారు. సామాన్యుడినైన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని, మీలో ఒకడిని, అందరి వాడిగా మీకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురికి స్వామిదాసు పరామర్శ

విస్సన్నపేట: గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న, రోడ్డు ప్రమాదంలో గాయాలైన వారిని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు ఆదివారం పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, సొసైటీ అధ్యక్షుడు ముత్యాలరావు, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, ఎంపీటీసీ జి. మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

నూజివీడు: రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్నం రామకోటయ్య ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కనకం కల్యాణ మందిరంలో ఆర్యవైశ్యులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రామకోటయ్య మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు విశేష కృషి చేశారన్నారు. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి ప్రతాప్ అప్పారావు అని, ఆయన విజయానికి మనందరం సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఆర్య వైశ్య సంఘం నాయకులు నారాయణ గోపీకృష్ణ, వనమా వెంకటేశ్వరరావు, చిన్నం శ్రీనివాసరావు, మిరియాల కృష్ణ కిషోర్, యండూరి కిషోర్, కుక్కడకు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడికి ఖండన

జి.కొండూరు: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విజయవాడలో రాయిదాడి టీడీపీ, దాని మిత్ర పక్షాలు చేసిన కుట్రేనని మైలవరం మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు అన్నారు. ముఖ్యమంత్రిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీనే ఇటువంటి చర్యలకు పాల్పడిందన్నారు. పోలీసులు త్వరితగతిని విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన కోరారు.

జగన్‌పై దాడి పిరికిపందల చర్య

చాట్రాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై శనివారం రాత్రి జరిగిన హత్యాయత్నం పిరికిపందల చర్య అని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం బూరుగుగూడెంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై పడిన తుమ్మ చెట్టు

గంపలగూడెం: తిరువూరు-మధిర ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై పెనుగొలను-చల్లగుండ్ల వారిపాలెం నడుమ ఆదివారం తుమ్మ చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు తగిన చర్యలు తీసుకొని రాకపోకలను పునరుద్ధరించారు.

22 మంది వలంటీర్ల రాజీనామా

ఆగిరిపల్లి: బొద్దనపల్లి, సగ్గూరు గ్రామాలకు చెందిన 22 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

ఎస్వీఆర్జీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మైలవరం: ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మైలవరం శ్రీరాజా ఎస్వీఆర్జీ నరసింహారావు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల కరస్పాండెంట్ ఎస్వీఎన్ నివృతరావు తెలిపారు. విద్యార్థులు జొరిగే మహేష్, ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం 463 మార్కులు, ఉమామహేశ్వర నాయక్ 428, ఓరుగు కల్యాణి బైపీసీలో 408, బైపీసీ ద్వితీయ సంవత్సరం ఎస్కే షెహనాజ్ 930, కరుకుల నీలిమ 926, ఎన్. శ్రావ్య 923, వి. లిఖిత 918, జి. భార్గవి 876 మార్కులు సాధించారని వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ద్వారకా తిరుమల దేవస్థానాల వంశపార్యంపర్య ధర్మకర్త, కళాశాల చైర్మన్ ఎస్వీ సుధాకరరావు అభినందించారు.

చైతన్య స్ఫూర్తి.. జ్ఞాన జ్యోతి అంబేడ్కర్

- వాడవాడలా అంబేడ్కర్ జయంతి
- విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళి
- పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ప్రశంసలు





తిరువూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు, నాయకులు ; మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తిరుపతిరావు, నాయకులు

తిరువూరు: అక్షరాలను ఆయుధాలుగా చేసుకుని సామాజిక అసమానతలు, అంటరానితనానికి వ్యతిరేకంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పోరాడారని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం ఆదివారం తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో ముఖ్యంగా దళితులు, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించించిన గొప్ప దార్శనికుడు అంబేడ్కర్ అని కొనియాడారు. తిరువూరు బోస్ సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతల తొలగింపునకు, అట్టడుగున ఉన్న వర్గాలు అన్ని విధాలా ఎదగడానికి అవసరమైన చేయూత నందించిన అంబేడ్కర్ అందరికీ దేవుడన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సీఎం వైఎస్ జగన్ నిజమైన అభ్యుదయ వాది అని ప్రశంసించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ రేగళ్ల మోహనరెడ్డి, పార్టీ నాయకులు చలమాల సత్యనారాయణ, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఆర్డీఓ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు. బోస్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. బార్ అసోసియేషన్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకదాని లక్ష్మీనారాయణ, గౌసుద్దీన్, న్యాయవాదులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరువూరు వాహినీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బంది శిక్షణా తరగతుల ప్రాంగణంలో, తిరువూరు పోలీసు స్టేషన్‌లో, ఎన్జీఓ అసోసియేషన్ కార్యాలయంలో, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ కార్యాలయాలలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు

రెడ్డిగూడెం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కర రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, వివిధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, చాట్ల రాబర్ట్స్, మల్లాది రాణి, కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరెడ్డి, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు: అంబేడ్కర్ జయంతిని జి.కొండూరు మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జి.కొండూరులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వేములకొండ సాంబశివరావు, ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వెల్లటూరులో కేడీసీసీబీ డైరెక్టర్ గుమ్మడపు రవీంద్రరాణా ఆధ్వర్యంలో, వెలగలేరులో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ సూరపనేని నాగేంద్ర, సర్పంచ్ యర్రగుంట మార్తమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.

- తోటమూల(గంపలగూడెం): తోటమూల వై-జంక్షన్ వద్ద వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ కోట శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, నాయకులు చెరుకు నర్సారెడ్డి, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, ఆలపాటి ఉమా, బొల్లా కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.
- ఎ.కొండూరు: కంభంపాడులో అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు, ఎంపీటీసీ కోట పుల్లారావు, వెంకన్న చౌదరి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి..

మైలవరం: బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దిశగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నిరుపేదలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించి, బానిసత్వం నుంచి విముక్తి కల్పించారన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ఆదాంపురం, పాత యూనియన్ బ్యాంక్ సెంటర్‌లోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు సర్నాల తిరుపతిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైలవరం ఏసీపీ కార్యాలయంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని ఏసీపీ మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక దళిత చైతన్య వేదిక వద్ద డాక్టర్ అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు రిటైర్డ్ ప్రభుత్వ అధికారి చాట్ల వీరాస్వామి ఆధ్వర్యంలో దళిత నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు బుర్రి ప్రతాప్ ఆధ్వర్యంలో పాత యూనియన్ బ్యాంక్ సెంటర్‌లో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

- ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శరత్, జిల్లా సభ్యులు నల్లమోతు చిన్నయ్య, కాకి జోజి, జోగి రాము తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. కొండపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయం. బీకాలనీ వద్ద కొండపల్లి పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో, ఎన్టీటీపీఎస్ పరిపాలనా భవనంలో చీఫ్ ఇంజినీర్ నాగరాజు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ప్రపంచ మేధావి బీఆర్ అంబేడ్కర్..

నూజివీడు: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నూజివీడు పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిల్లా చరణ్, కౌన్సిలర్ ప్రదీప్, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలేజీ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సెస్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య నవీన లావణ్యలత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య ఎం. చంద్రశేఖర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ గోపాలరాజు, ఏఓ భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

- చాట్రాయి: మండలంలోని సూరంపాలెం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. చనుబండలో డాక్టర్ కంచర్ల భాస్కరరావు, కంచర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనార్ధనవరంలో దారా రాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ సచివాలయం, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ మురళి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.
- ముసునూరు: కాట్రేనిపాడు సౌత్, నార్త్ దళితవాడల్లో అంబేడ్కర్ చిత్రపటం, విగ్రహానికి నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ కంబాల కృష్ణవేణి రాంబాబు, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పెదగర్ల స్వరూపరాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల వ్యాప్తంగా ఆదివారం అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. కొర్లగుంటలో ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డా.వరికూటి ప్రతాప్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముసునూరులో జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ కోరు అనిల్ ఆధ్వర్యంలో దళిత నేతలు నివాళులర్పించారు. వేల్పుచర్ల తూర్పు, పడమర దళితవాడల్లో అంబేడ్కర్ జయంతి నిర్వహించి అన్నదానం చేశారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మోహన్‌రావు, శ్రీనివాస్, సీనియర్ వైద్యుడు డా.బాబూరావు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ, పోలీస్ కార్యాలయాల్లో తహసీల్దార్ జవహర్‌బాజీ, ఎస్ఐ వాసు నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు గూట్ల రంగారావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బలివే, చింతలవల్లి, గుళ్ళపూడి, లోపూడి, రమణక్కపేట, వలసపల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ కోన రమేష్ గ్రామంలోని వృద్ధులు, దివ్యాంగులు 60 మందికి పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి అభినందించారు.
- విస్సన్నపేట: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ గద్దల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
- ముసునూరు: సాధన ల్యాండ్ లెస్ పూర్ పీపుల్స్ సంఘ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కంకట హన్నా, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.
- ఆగిరిపల్లి: ఈదరలో అంబేడ్కర్ విగ్రహానికి భీమ్ రావు దళిత సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మోగదాటి జోజిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆగిరిపల్లి జెడ్పీ హైస్కూల్స్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎస్టీయూ నాయకులు తాడి నరసింహారావు, వేణుగోపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మన హక్కులకై పోరాడు ఉద్యమ సంస్థ నేత అయ్యంకి సురేష్‌బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు పాలడుగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొవ్వలి బాబూరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.



తిరువూరులో నివాళులర్పిస్తున్న ఆర్డీఓ మాధవి, సిబ్బంది



కొండూరులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, నాయకులు



తోటమూలలో నివాళులర్పిస్తున్న నాయకులు



రెడ్డిగూడెంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు



ఇబ్రహీంపట్నంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నూజివీడులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నాయకుల నివాళి



కాట్రేనిపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు

సీఎం జగన్‌పై భౌతిక దాడులు హేయం

- నియోజకవర్గాల్లో పెల్లుబికిన ఆగ్రహం
- నిందితులను కఠినంగా శిక్షించాలని నాయకుల డిమాండ్

తిరువూరు: ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని శక్తులు భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన రాయి దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరువూరు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఆదివారం కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, జెడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి, తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, నాయకులు పాల్గొన్నారు.

- మైలవరం: హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు కొద్ది రోజుల్లోనే రాజకీయ సమాధి తప్పదని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరంలోని ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలు బైఠాయించి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు పాల్గొన్నారు.
- జి.కొండూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ జి.కొండూరు మండలం వెలగలేరులో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు సూరపనేని నాగేంద్ర ఆధ్వర్యంలో నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నాగేంద్ర మాట్లాడుతూ హత్యయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.
- తోటమూల(గంపలగూడెం): వైఎస్సార్ సీపీ మండల శాఖ ఆధ్వర్యంలో తోటమూలలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి, జెడ్పీటీసీ కోట శామ్యూల్, మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, చెరుకు నర్సారెడ్డి, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, ఆలపాటి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- ఇబ్రహీంపట్నం: కేతనకొండలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యుడు సువర్ణరాజు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై సంఘీభావం ర్యాలీ నిర్వహించారు. మండల కోఆప్షన్ సభ్యుడు నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ఇబ్రహీంపట్నం పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ జోగి రాము ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి గుమ్మడి కాయతో దిష్టి తీశారు. నల్లమోతు ప్రసన్నబోసు, కుంచం జయరాజు, కోమటి కోటేశ్వరరావు, సర్పంచి నాగరాజు పాల్గొన్నారు.
- రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా రెడ్డిగూడెం ప్రధాన సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
- ఆగిరిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి నిరసనగా ఆగిరిపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసనలు తెలిపారు. వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణ తట్టుకోలేక చంద్రబాబే ఈ దాడి చేయించారని ఎంపీటీసీ సాదం గోపి ఆరోపించారు. అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగుల్ మీరా, సీతారామపురం సర్పంచ్ అత్తి మురళి, వైఎస్సార్ సీపీ నాయకులు నక్కనబోయిన పండు, వాకా నరేశ్వరరావు, నేరుసు రాజేష్, ఎస్కే భాష, మౌలాలి, కంబాల ప్రదీప్ పాల్గొన్నారు.
- జి.కొండూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వేములకొండ సాంబశివరావు ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- నూజివీడు: నూజివీడులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం నల్లరిబ్బన్లతో వైఎస్సార్ సీపీ నేతలు నిరసన తెలిపారు.పార్టీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, గుడిమళ్ల కృష్ణంరాజు, రామిశెట్టి మురళీకృష్ణ, పగడాల సత్యన్నారాయణ, పిల్లా చరణ్, ముస్లీం మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ యూనస్ పాషా తదితరులు పాల్గొన్నారు.
- జి.కొండూరు: ముఖ్యమంత్రిపై హత్యాయత్నానికి నిరసనగా జి.కొండూరు మండల పరిధి కట్టుబడిపాలెం గ్రామంలో మండల బీసీ సెల్ కన్వీనర్ చెన్నూరు సుబ్బారావు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ దొంతాల సత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు చెన్నూరు భారతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దారావత్ సాయి, నాయకులు పాల్గొన్నారు.
- విస్సన్నపేట: స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు మాట్లాడుతూ సీఎం జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడి చేయించారన్నారు. ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఎంపీటీసీ జి. మల్లయ్య, కె తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మైలవరంలో నిరసన తెలుపుతున్న సర్నాల తిరుపతిరావు, నాయకులు



వెలగలేరులో నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తోటమూలలో నల్లబ్యాడ్జీలతో నిరసన



కేతనకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



రెడ్డిగూడెం సెంటర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జెడ్పీటీసీ విజయభాస్కరరెడ్డి, నాయకులు



ఆగిరిపల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు



కట్టబడిపాలెంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



విస్సన్నపేటలో నిరసన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

నేటి నుంచి నవమి వేడుకలు

చాట్రాయి: చనుబండ కోదండ రామాలయంలో సోమవారం నుంచి శనివారం వరకు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ నెల 9న శ్రీరామచంద్రుడుని పెళ్లికొడుకుని చేసి భద్రాచలం నుంచి వచ్చిన తలంబ్రాలను కలిపారు. 15న స్వామివారికి విశేష పూజలు, 16న (ఎదుర్కోలు ఉత్సవం) రాత్రి వధూవరుల అన్వేషణ, 17న మధ్యాహ్నం 12.35 గంటలకు స్వామివారి కల్యాణం, 18న మహా పట్టాభిషేకం, అన్నదానం, రాత్రికి రథోత్సవం, 19న మధ్యాహ్నం వసంతోత్సవం, 20న రాత్రి నిర్వహించే పవళింపు సేవతో నవమి వేడుకలు ముగుస్తాయని ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి వివరించారు.

17 నుంచి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు

నూజివీడు: గొల్లపల్లిలోని రఘునాథస్వామి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి 25వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. సతీష్‌కుమార్ ఆదివారం తెలిపారు. ప్రతిరోజూ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 20న రాత్రి 9 గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం, అనంతరం అశ్వవాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. 25న రాత్రి 9గంటలకు స్వామివారి పవళింపుసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

భవానీపురం(విజయవాడపశ్చిమ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ప్రజోపకర సేవలు అందించేందుకు నడుం కట్టిన అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు అభినందనీయులని ప్రభుత్వ ఆస్పత్రి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఎస్ విఠల్‌రావు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా గొల్లపూడి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని ఏబీసీడీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వేదాంతం శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రొంపిచర్ల సత్యనారాయణ, రేమల్లె గోపాలం, మిరియాల నరసింహారావు, గరికముక్కు మోహన్‌రావు దారా నాగేశ్వరరావు పాల్గొన్నారు.